జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
శుక్రవారం | 30 | మే | 2025 ◆ పేజీలు : 5

## మంత్రిలతో కలిసి రివ్యూ మీటింగ్ లో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి, మే29, (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రం మంత్రులు, అధికారులతో కలిసి సత్తుపల్లి శాసన సభ్యురాలు ఖమ్మం కలెక్టరేట్లో జరిగిన రివ్యూ మీటింగ్ లో గురువారం ఆమె పాల్గొన్నారు. ప్యాడీ, ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువ వికాస్, భూ భారతి పై అధికారులతో జరిగిన సమీక్షా సమావేశం లో పాల్గొన్న  తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి శ్రీ బట్టి విక్రమార్క,తెలంగాణ రాష్ట్ర మంత్రి

మిగతా 5 లో...

- జూన్ 3 నుంచి జూన్ 20 వరకు అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణ
- ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను పార దర్శకంగా ఎంపిక చేయాలి
- ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు టోకెన్ ద్వారా ఉచిత ఇసుక సరఫరా
- వానాకాలం ముందస్తు సాగుకు రైతులను సన్నద్ధం చేయాలి
- వానాకాలం పంట సాగుకు ఎరువులు, విత్తనాల కొరత రాకుండా చర్యలు
- నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వర్షాకాల ఆరోగ్య కార్యాచరణ ప్రణాళిక, వ్యవసాయ శాఖ ముందస్తు సాగుపై ఉమ్మడి ఖమ్మం జిల్లా కలెక్టర్ లు, జిల్లా అధికారులతో సమీక్షించిన డిప్యూటీ సీఎం, మంత్రులు




### ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను...
# పకడ్బందీగా అమలు చేయాలి
### డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.గురువారం ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వర్షాకాల ఆరోగ్య కార్యాచరణ ప్రణాళిక, వ్యవసాయ శాఖ ముందస్తు సాగు వంటి పలు అంశాలపై ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్లతో కలిసి సమీక్షించారు.సమీక్ష లో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ నకిలీ విత్తనాలు అమ్మే వారి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. నకిలీ విత్తనాల కారణంగా రైతులు పెట్టే లక్షల రూపాయల పెట్టుబడి, వారి కష్టం వృధా అవుతుందని అన్నారు. నకిలీ విత్తనాలు అరికట్టేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి అవసరమైన సహకారం తీసుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్మే వారికి పుట్టగతులు లేకుండా చేయాలని అన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో రికార్డు స్థాయిలో

మిగతా 2 లో...



### ఖమ్మం మహిళా మార్ట్ ను లాభాల బాటలో నడిపేలా
# మహిళా సంఘాలు నిరంతరం కృషి చేయాలి

- జిల్లా  కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- మహిళలు ప్రతి రూపాయిని ఆదాయం పెంచే కార్యక్రమాలకు ఉపమోగించుకొని వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవాలి
- సీక్వెల్ రోడ్డులోని మహిళా మార్ట్ సందర్శించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా కలెక్టర్లు

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక ఖమ్మం మహిళా మార్ట్ ప్రత్యేకత చాటే విధంగా మార్ట్ నిర్వహణకు మహిళా సంఘాలు బాధ్యత వహించాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్    ఖాన్ అన్నారు.గురువారం ఖమ్మం, వైరా రోడ్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన మహిళా మార్ట్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్. వి. పాటిల్, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్    దత్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్    రాజ్, ఖమ్మం జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్    లతో కలిసి ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్    ఖాన్ సందర్శించారు. మహిళామార్ట్ ఏర్పాటుకు దోహదపడిన పలు అంశాలు, మార్ట్ యొక్క ఉద్దేశ్యం, విక్రయించే ఉత్పత్తులు, ఖమ్మం బ్రాండింగ్ విలువ పెంచేందుకు తీసుకున్న చర్యలు వంటి పలు అంశాలను జిల్లా కలెక్టర్ వివరించారు. మార్ట్    లో ఏర్పాటు చేసిన వస్తువులు, ఉత్పత్తులను పరిశీలించి తృణ ధాన్యాలు, పప్పులను మహిళలు ప్యాకింగ్ చేసే విధానాన్ని ఆసక్తిగా తిలకించారు. ధూప్    స్టిక్, అగర్ బత్తులు వేటితో తయారు చేశారని మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, సీపీ, ఎస్పీ, డీఎఫ్    ఓలు పలు ఉత్పత్తులను మార్ట్    లో కొనుగోలు చేశారు. ఖమ్మం మహిళా మార్ట్ బాగుందని కితాబు ఇస్తూ, వ్యాపారం అను కూలతకు మహిళా నిర్వాకురాలకు

మిగతా 5 లో...

## ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను...

# పకడ్బందీగా అమలు చేయాలి




(మొదటి పేజీ తరువాయి...) ధాన్యం కొనుగోలు చేసి రైతులకు చెల్లింపులు కూడా పూర్తి చేశామని అన్నారు. 5 లక్షల రూపాయలతో పేదలకు ఇండ్లు కట్టించే పథకం దేశంలో ఎక్కడా లేదని, ఒకేసారి 3 వేల 500 ఇండ్లు మంజూరు చేయడం చాలా సాహసోపేతమైన నిర్ణయమని అన్నారు. 22 వేల 500 కోట్లతో 4 లక్షల 50 వేల ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేస్తుందని, లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరగాలని అన్నారు.మనిషికి భూమికు ఉన్న అనుబంధం గత ప్రభుత్వం ధరణి పేరుతో చాలా ఇబ్బందులకు గురి చేసిందని అన్నారు. భూ భారతి చట్టంతో ప్రజలకు ఉన్న భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజలకు భూ భారతి చట్టంపై అవగాహన కల్పిస్తూ మండలాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు.జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందే వివిధ పథకాలు వివరించాలని అన్నారు. ఉదయం జాతీయ పతాకావిష్కరణతో పాటు సాయంత్రం అసెంబ్లీ నియోజకవర్గం హెడ్ క్వార్టర్ లో వేడుకలు నిర్వహణ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.త్రాగునీటి సరఫరా ఇబ్బందులు రాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని అన్నారు. ఆసుపత్రి నిర్వహణ పకడ్బందీ ఉండాలని, అవసరమైన మందుల స్టాక్ పంపుతున్నామని, ప్రతి నెలా ఆరోగ్య శ్రీ, డ్రగ్స్ చెల్లింపులు పూర్తి చేస్తున్నామని అన్నారు.సమీక్ష లో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖల మంత్రివర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నకిలీ విత్తనాల పై తీసుకుంటున్న చర్యలు వెంటనే పత్రికలు, మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను ర్యాండమ్ గా చెక్ చేయాలని, అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు చేరాలని మంత్రి సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల ప్రొసిడింగ్స్ మంజూరు చేయడంతో పాటు నిర్మాణ పనులు పురోగతిని కూడా నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు బాగా జరుగుతున్నాయని, ఈ సంఖ్య మరింత పెరగాలని అన్నారు.రుతుపవనాలు ముందుగా వచ్చిన నేపథ్యంలో వానాకాలం పంట సాగుకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందు బాటులో పెట్టాలని అన్నారు. రాష్ట్రంలోని పేదలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, ఆర్థిక వ్యవస్థ బాగు చేస్తూ ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తున్నామని అన్నారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం పనులు 200 కోట్లతో ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు.సమీక్ష లో వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఎరువుల, విత్తనాల కొరత రాకుండా జిల్లాలో పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కలెక్టర్లపై ఉంటుందని అన్నారు. స్టాక్ వివరాలను రెగ్యులర్ గా మానిటర్ చేస్తూ ప్రతి మండలంలో అవసరమైన అన్ని రకాల విత్తనాలు, ఎరువుల స్టాక్ అందుబాటులో ఉండాలని అన్నారు.సమీక్ష లో రెవెన్యూ , హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, అసైన్మెంట్ భూములలో పోజిషన్ లో ఉన్న నిరు పేదలకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచన ఉందని, వీటికి సంబంధించి ప్రతిపాదనలు ఉంటే సమర్పించాలని అన్నారు. సాదా బైనామా సంబంధించి ప్రభుత్వ భూములకు కూడా కొంతమంది దరఖాస్తులు చేసుకున్నారని, వీటిని తక్షణమే తిరస్కరించాలని మంత్రి ఆదేశించారు.హైకోర్టు నుంచి స్టే తొలగిన వెంటనే అర్హత ఉన్న సాదా బైనామాలను పరిష్కరిస్తామని అన్నారు. జూన్ 3 నుంచి జూన్ 20 వరకు అన్ని రెవెన్యూ గ్రామాలలో తహసిల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని మంత్రి ఆదేశించారు.దేశంలో ఎక్కడా పేదలకు ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వడం లేదని, లబ్దిదారులను పూర్తి పారదర్శకంగా, నిరు పేదలను ఎంపిక చేయాలని అన్నారు. ఒత్తిడులకు లోనై అనర్హులకు ఎక్కడైనా ఇండ్లు మంజూరు చేస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు పెట్టుబడి సొమ్ము లేకపోతే మహిళా సంఘాల ద్వారా రుణాలు మంజూరు చేయాలని మంత్రి తెలిపారు. జూన్ 10 లోపు పైలెట్ ప్రాజెక్టు క్రింద మంజూరు చేసిన ఇండ్లు గ్రౌండింగ్ పూర్తి కావాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు కోసం అవసరమైన ఇసుక లబ్దిదారులకు టోకెన్ ద్వారా ఉచితంగా అందించాలని, ఇందిరమ్మ ఇండ్ల పేరిట అక్రమ ఇసుక రవాణా జరగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ఇంటి నిర్మాణం పరికరాల ధరల నియంత్రణ కు కలెక్టర్ లు చర్యలు తీసుకోవాలని అన్నారు. సగం దశలో మిగిలిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కూడా పూర్తి చేయాలని మంత్రి సూచించారు.నీటి పారుదల శాఖ పరిధిలో పెండింగ్ ఆపరేషన్ అండ్ మేయింటెనెన్స్ పనులు ప్రాధాన్యత క్రమంలో చేపట్టి పూర్తి చేయాలని మంత్రి సూచించారు. పేదల సంతోషం కోసం ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ఎంపి రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ★ తడిచిన ధాన్యాన్ని రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఉన్న సందేహాలను మంజూరు పత్రాల పంపిణీ సమయంలో నివృత్తి చేయాలని అన్నారు.ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ప్రస్తుత యాసంగి సీజన్ లో ఎన్నడూ లేని విధంగా పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు చేశామని, లక్షా 21 వేల మెట్రిక్ సన్న రకం ధాన్యం, 95 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి బోనస్ తో సహా చెల్లింపులు పూర్తి చేశామని అన్నారు. వరంగల్, హన్మకొండ ప్రాంతాల్లో కూడా రైస్ మిల్లులకు అలాట్మెంట్ చేశామని అన్నారు.సన్న రకం ధాన్యంకు బోనస్ ప్రకటించడంతో ఖమ్మం జిల్లాలో సాగు పెరిగిందని, రాబోయే వానాకాలం పంట దాదాపు 6 లక్షల ఎకరాలకు పైగా సాగు జరుగుతోందని, రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉండేలా పర్యవేక్షిస్తున్నా మని కలెక్టర్ తెలిపారు.ఎక్కడా కల్తీ విత్తనాల విక్రయం జరగకుండా జాగ్రత్త వహిస్తున్నామని అన్నారు. గ్రామంలో ఎక్కడైనా కల్తీ విత్తనాలు విక్రయాలు జరిగితే వెంటనే సమాచారం తెలిసేలా వ్యవస్థ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ఎరువుల లభ్యతపై రెగ్యులర్ గా సమీక్ష చేసుకుంటూ ఎక్కడా కొరత రాకుండా చూస్తామని అన్నారు.నేలకొండపల్లి, బోనకల్ మండలాల్లో భూ భారతి చట్టం పైలెట్ ప్రాజెక్టు క్రింద రెవెన్యూ సదస్సులు నిర్వహించామని అన్నారు. భూ సమస్యలపై నేలకొండపల్లి మండలంలో ప్రజల నుంచి 3224 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో 1791 సాధా బైనామా దరఖాస్తులు ఉన్నాయని, ఫీల్డ్ సర్వే చేసి డాక్యుమెంట్ ఉన్న అర్హులకు సమస్య పరిష్కరించి పట్టాలను పంపిణీ చేస్తామని అన్నారు.మిగిలిన 1433 పైగా దరఖాస్తులో ఎక్కువ శాతం సర్వే నెంబర్ విస్తీర్ణం, సర్వే నెంబర్ పాస్ బుక్ లో ఎక్కలేదని దరఖాస్తులు వచ్చాయని, క్షేత్ర స్థాయి ఎంజాయ్ మెంట్ సర్వే చేసి 299 దరఖాస్తులు ఆమోదించామని, ప్రతి తిరస్కరించిన దరఖాస్తుకు కారణం స్పష్టంగా తెలియ జేస్తున్నామని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు మంజూరు చేసిన 800 పైగా ఇండ్లలో 30 ఇండ్లు చివరి దశకు చేరుకున్నాయని అన్నారు. 200 పైగా లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాలు మంజూరు చేసి ఇంటి నిర్మాణం చేపట్టామని అన్నారు.రాబోయే వానాకాలం లోతట్టు ప్రాంతాలలో నీటి నిల్వ ఉండకుండా పెద్ద ఎత్తున ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టామని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకున్నామని అన్నారు.కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నకిలీ విత్తనాలపై పటిష్టమైన విజిలెన్స్ ఏర్పాటు చేశామని అన్నారు. కోర్టు స్టే తొలగిన వెంటనే సుజాత నగర్ పైలెట్ మండలంలో సాధా బైనామా సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు.కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను అర్హులకు పంపిణీ చేయాలని అన్నారు. ఇంటి నిర్మాణ సామాగ్రి తక్కువ ధరకు పేదలకు అందించాలని అన్నారు. జిల్లాలో కొన్ని చోట్ల రైస్ మిల్లుల వద్ద తరుగు పేరుతో ధాన్యం కోత విధిస్తున్నారని , దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కొత్తగూడెం ఆసుపత్రిలో వైద్యుల కొరత ఉందని అన్నారు.వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో ధాన్యం కొనుగోలు సజావుగా జరిగిందని, యాసంగి సీజన్ లో కొంత ఇబ్బంది జరిగిందని, వచ్చే సీజన్ లో ఇటువంటి సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ గత ప్రభుత్వం లో గృహలక్ష్మి క్రింద బేస్మెంట్ స్థాయి వరకు నిర్మించి డబ్బులు రాకుండా నిలుపుదల అయిన వాటికి ఇల్లు పూర్తి చేసే విధంగా డబ్బులు మంజూరు చేయాలని, సత్తుపల్లి నియోజకవర్గ ప్రాంతంలో వైద్యుల కొరత ఉన్నదని, 100 పడకల ఆసుపత్రికి అనుగుణంగా వైద్యులను కేటాయించాలని కోరారు.ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ బి.రోహిత్ రాజ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్త కళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, డి.ఎఫ్.ఓ. సిద్దార్థ్ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్ లు పి. శ్రీనివాస్ రెడ్డి, వేణుగోపాల్, డిఆర్వో ఏ. పద్మశ్రీ, ఉమ్మడి జిల్లాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 31న చలో హైదరాబాద్

- రజతోత్సవ వేడుకలను జయప్రదం చేయండి
- జర్నలిస్టులకు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి పిలుపు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఈనెల 31న హైదరాబాద్ లోని నెక్లెస్ రోడ్ లో జరిగే టి యు డబ్ల్యు జే (టి జే ఎఫ్ ) 25 ఏళ్ల రజతోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి జే ఎఫ్ ) ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకు తోట ఆదినారాయణ, ప్రధాన కార్యద ర్శి చిర్రా రవి లు పిలుపునిచ్చారు. టియు డబ్ల్యు జే (టి జే ఎఫ్ ) జిల్లా ముఖ్య నాయకుల సమావేశం గురువారం టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ సందర్భంగా ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్ర సాధన కోసం జర్నలిస్టుల కృషి మరువలేనిదాన్ని, జర్నలిస్ట్ యూనియన్ గా ఆ విర్భవించి 25 ఏళ్ళు పూర్తవుతున్న సందర్భంగా రజతోత్సవ వేడుకలను హైదరాబాద్ లో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టు లో పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తమ యూని యన్ నిరంతరం పనిచేస్తుందని, అందులో భాగంగా పలు తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి జే ఎఫ్ ) జాతీయ నాయకులు వెన్నబోయిన సాంబశివరావు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు వనం నాగయ్య, మందుల ఉపేందర్, శ్రీధర్ శర్మ, నాగయ్య ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొర కొప్పుల రాంబాబు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, కార్యదర్శి కర్రిషా అశోక్, మీడియా ఇంచార్జ్ తిరుపతిరావు, నాయకులు పోన్నె బోయిన పాన కాలరావు, ఉల్లోజు రమేష్, నల్లమోతు శ్రీనివాస్, మోహన్ ,సాయి, వెంకటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాటను నెరవేర్చిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు తుమ్మల యుగంధర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** షైనింగ్ హాండ్స్ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవ సంస్థకు వాహనం మంజూరు చేస్తానని ఒకసారి హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ వదిలేయకుండా సేవా సంస్థకి వాహనం మంజూరు చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తనయుడు యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మల యుగంధర్. ప్రజలకు తాను ఒక మాట ఇస్తే దానిని అలా వదిలేయకుండా ఇచ్చిన మాటను నెరవేస్తాడు. అందరి మన్నుల్ని పొందుతతూ అందరి దీవెనలతో ప్రజలలో ఒకడిగా ఉంటూ ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల అవసరాల మేరకు ప్రజలకు సేవ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు తుమ్మల యుగంధర్. ఈ సందర్భంగా సేవా సంస్థ వ్యవస్థాపకులు మాట్లాడుతూ తుమ్మల యుగంధర్ మా సంస్థకు వాహనం మంజూరు చేస్తానని మాట ఇచ్చాడు ఇచ్చిన మాటను నెరవేర్చిన కాంగ్రెస్ యువజన నాయకులు తుమ్మల యుగంధర్ కి నా హృదయపూర్వక ధన్యవాదములు. అలాగే ఎనిమిదవ డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులు మాకు ఎంతగానో సహాయ సహకారాలు అందించినందుకు కృతజ్ఞతలు. ఈ వాహనము తో అభాగ్యులకు, అనాధలకు, ప్రతి నిరుపేద వాడికి ఉపయోగపడే లా మా సంస్థ ద్వారా అందిస్తామని వ్యవస్థాపకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ కొత్తపల్లి పుష్ప, కొప్పుల రామారావు,దామల సత్యం సతీష్,మహమ్మద్ అలీ,,లక్ష్మణ్,మహేష్,వెంకటేశ్వర్లు,ప్రకాష్,బన్ను తదితరులు పాల్గొన్నారు.

## నోటిఫికేషన్ తో భర్తీ చేయండి

- అధికారులకు విన్నవించుకున్న ముగ్గు వెంకటాపురం గ్రామస్తులు





**కల్లూరు మే 29 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని ముగ్గు వెంకటాపురం గ్రామపంచాయతీ, ఆవాస గ్రామం చైతన్య నగర్ నందు 1,2 అంగన్వాడి సెంటర్ లో టీచర్లుగా పనిచేస్తున్న అత్తునూరి కృష్ణవేణి,కొత్తపల్లి విజయ కుమారి ల పదవి కాలం ముగియడంతో ఆ రెండు సెంటర్లలో అంగన్వాడి టీచర్ పోస్టు ఖాళీగా ఉన్నాయని ఉన్నతాధికారులు చొరవతో ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేస్తే నిరుద్యోగులలో ఎవరికో ఒకరికి ఉపాధి అవకాశం కలుగుతుందని వెంటనే నోటిఫికేషన్ ద్వారా అంగనవాడి టీచర్ పోస్టులను భర్తీ చేయాలని ముగ్గు వెంకటాపురం గ్రామస్తులు అధికారులకు విన్నవించుకున్నారు.గ్రామంలో దాదాపు 30- 40 మంది అర్హత కలిగిన మహిళలు ఆశతో ఎదురుచూస్తున్నారని తెలిపారు. వీరిలో కొంతమంది మహిళలు భర్తలను కోల్పోయి ఒంటరి జీవనం గడుపుతున్నారని మరికొందరు భర్తల ఆరోగ్య పరిస్థితి బాగోలేక ఆర్థిక స్థితిగతులతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ముగ్గు వెంకటాపురం సెంటర్ నందు ప్రస్తుతం ఆయా గా కువ్వారపు కృష్ణవేణి భర్త సురేష్ కుమార్, చైతన్య నగర్ సెంటర్ లో వాసం సమత ఆయా గా పనిచేస్తున్నారు. గ్రామంలో విశ్వసనీయ సమాచార మేరకు ఆయా గా పనిచేస్తున్న వారికే టీచర్ పోస్టులు ఇస్తున్నారనే రూమర్ గ్రామంలో విద్యావంతులైన మహిళలలో భయాందోళనకు గురి చేస్తుందని తెలిపారు.వాస్తవం ఎంతో తెలియదు గాని చర్చ మాత్రం చక్కర్లుకొడుతుంది.దీంతో అప్రమత్తమైన మహిళలు స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో, ఖమ్మం కలెక్టర్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో నోటిఫికేషన్ విడుదల చేసి మాకు న్యాయం చేయండని విన్నవించుకున్నట్లు తెలిపారు. ఐసిడిఎస్ నియమ నిబంధనల ప్రకారం ఎవరైతే అర్హులో వారికే అంగనవాడి టీచర్ పోస్టులను భర్తీ చేయాలని కోరుతున్నట్టు తెలిపారు.ఈ విషయంపై సిడిపిఓ రత్న జ్యోతిని వివరణ కోరగా ముగ్గు వెంకటాపురం గ్రామపంచాయతీలో రెండు అంగనవాడి సెంటర్లు టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని బర్తి చేయుటకుగాను తమంతట తాము ఏమి చేయబోమని దీనికి చైర్మన్ జిల్లా కలెక్టర్ కొనసాగుతారని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నోటిఫికేషన్ ద్వారా ఖాళీలు భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు.వీటి విషయంలో ఎవరు ఆందోళనకు, అపోహలకు గురి కావద్దని అన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల అవగాహన సమావేశం

- మున్సిపల్ కమిషనర్ నరసింహా



**సత్తుపల్లి మే29(ప్రజా జ్యోతి ):** సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలో గురువారం మున్సిపల్ కమిషనర్ కే నరసింహ ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు అవగాహన సమావేశం గురువారం మున్సిపల్ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి మంజూరు పత్రం అందిన 45 రోజులలోపు ఇంటి నిర్మాణం మొదలు పెట్టాలని స్పష్టం చేశారు. బేస్మెంట్ స్థాయికి లక్ష రూపాయలు, గోడల నిర్మాణానికి లక్ష రూపాయలు,స్లాబ్ పూర్తయ్యాక రెండు లక్షలు, ఇంటి నిర్మాణం పూర్తి అయ్యాక లక్ష రూపాయలు చొప్పున మొత్తం 5 లక్షలు నేరుగా లబ్ధిదారుని ఖాతాలో,బ్యాంకు ఖాతాలో జమ చేయబడతాయి అని తెలియజేశారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 400 నుంచి 600 చదరపు అడుగుల లోపు ఇంటి కొలత ఉండాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ ఏఈ పవన్, మున్సిపల్ మేనేజర్ మైసూర్ శ్రీనివాస్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బద్దల.త్రిషకు నివాళులు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** గురువారం ఎదులాపురం మున్సిపాలిటీ, ఎదులాపురం కి చెందిన బద్దల.శ్రీను కుమార్తె బద్దల.శిరీష (16),ఈ రోజు ఉదయం వారి స్వగృహం లో గుండెపోటు తో మృతి చెందింది. కాగా విషయం తెలుసుకున్న భూక్యా.సురేష్ నాయక్ వారి స్వగృహం నందు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.నిరుపేద కుటుంబం కావడంతో దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం తన సొంత నిధులు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి అలాగే వారి ఆత్మకి శాంతి కలగాలని భగవంతునికి ప్రార్థించారు.అలాగే వారి కుటుంబాన్నీ ఓదార్చి కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో టేకుమట్ల.శ్రీను, ఏపూరి.ఉపేందర్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు, పురుగుమందులు అమ్మకపోతే క్రిమినల్ చర్యలు

- మండల వ్యవసాయ అధికారి సీతారాంరెడ్డి, ఎస్ఐ కూచిపూడి జగదీష్



**తిరుమలాయపాలెం, మే 29, ప్రజాజ్యోతి :** తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని రైతు వేదిక నందు గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలో మండలంలోని పురుగుమందులు, విత్తనాల షాపు యజమానులు, డీలర్లతో తిరుమలయపాలెం మండల వ్యవసాయ అధికారి సీతారాం రెడ్డి, ఎస్సై కూచిపూడి జగదీష్ సమావేశానికి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ వానాకాలం సమీపిస్తుండటంతో రైతులు వివిధ రకాల పంటలు పండించుటకు సన్నదమవుతున్న వేళ ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, సీడ్స్ అమ్మే దుకాణదారులు, డీలర్లు నాణ్యమైన విత్తనాలు పురుగుమందులు అమ్మాలని, నకిలీ విత్తనాలు నకిలీ పురుగు మందులు తక్కువ ధరకు వస్తున్నాయనే పేరుతో అమాయకపు రైతులను మోసగించరాదని తెలపడం జరిగింది. నకిలీ విత్తనాలు అమ్మే వారి వివరాలు తమకు తెలియజేయాలని తెలిపారు. నకిలీ విత్తనాలు, నకిలీ పురుగు మందులు అమ్మిన యెడల వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని తెలియజేయడం జరిగింది. కావున దుకాణదారులు, యజమానులు, డీలర్లు గమనించి మాకు సహకరించవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, సీడ్స్ అమ్మే దుకాణదారులు, డీలర్లు పాల్గొన్నారు.

## రోటా వైరస్ పై ఒకరోజు వర్క్ షాప్

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి బి కళావతి భాయ్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఖమ్మం అర్బన్ లోని భక్త రామదాసు కళాక్షేత్రంలో మధ్యాహ్నం 2 గంటల నుండి సాయింత్రం 5 గంటల వరకు మెడికల్ ఆఫీసర్లు, రిపోర్టులు చేసే సూపర్వైజర్లు, ఏ.ఎన్.ఎం.లకు ' రోటా వైరస్, ఇతర వ్యాక్సిన్ లపై రీ–ఓరియేంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు.జిల్లాలో ఇప్పటికే మనం 97 % వ్యాక్సిన్ ను ఎస్టిమేటెడ్ చిల్డ్రన్ కు వ్యాక్సిన్ వేస్తున్నామని, 100 % వ్యాక్సిన్ ను వేయడానికి సిద్ధంగా ఉండాలని, మనం వేస్తున్న వ్యాక్సిన్ గురించి ఏ.ఎన్.ఎం మరియు సూపర్వైజర్లు పిల్లల తలితండ్రులకు వివరంగా చెప్పి, వాటి మూలంగా 8 రకాలైన ప్రాణాంతకమైన వ్యాధుల నుండి పిల్లలను రక్షిస్తున్నామని, వ్యాక్సిన్ వేసిన రోజు కొందరు పిల్లలకు ఆబ్సెస్ అవుతుందని, కొద్దిగా జ్వరం కూడా వస్తుందని,అంతమాత్రాన భయపడవద్దని, తగు జాగ్రత్తలు చెప్పాలని, చల్లని నీటిలో ముంచిన గుడ్డను ఆబ్సెస్ ఐన వద్ద అద్దాలని,పారాసెటమాల్ సిరప్ దగ్గర ఉంచుకోవాలని, వ్యాక్సిన్ ల పట్ల ఇంకా కొందరిలో అపోహలు ఉన్నాయని, వాటిని దూరం చేయాలనీ, డాక్టర్లు, పారా మెడికల్ సిబ్బంది ఇమ్యూనైజేషన్ షెడ్యూల్ పట్టికను జాగ్రత్తగా గుర్తుపెట్టుకోవాలని, ప్రజలు, చిన్న పిల్లల తలితండ్రులు ఎవ్వరూ అడిగినా తడుముకోకుండా మనం చిన్న పిల్లలకు వేస్తున్న వ్యాక్సిన్ డోస్, వేస్తున్న చోటు తెలపాలని, వివరాలు మాతా శిశు సంరక్షణ కార్డ్ లో నమోదు చేయాలనీ, వ్యాక్సిన్ డ్యూ డేట్ కూడా తప్పక రాయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి తెలిపారు.కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. చందునాయక్, డబ్ల్యూ.హెచ్.ఓ. రాష్ట్ర శిక్షకులు డా. మురహరి రోటా వైరస్ వ్యాక్సిన్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలిజేశారు. ప్రోగ్రాం ఆఫీసర్ డా. రామారావు, డెమో సుబ్రహ్మణ్యం, డి.పి.హెచ్.ఎన్.ఓ. శేషు రత్నం, డి.వి. ఎల్. ఎం. రమణ, మెడికల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు, ఏ.ఎన్.ఎం.లు పాల్గొన్నారు.

## పులిపాటి ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా హోలీ స్పిరిట్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పసలపూడి రమేష్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఖమ్మం కర్ణగిరి చర్చి ప్రాంగణంలో హోలీ స్పిరిట్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పులిపాటి ప్రసాద్ జన్మదిన వేడుకలను ఆత్మీయ సేవకుల మధ్యలో ఘనంగా నిర్వహించారు . అనంతరం కేక్ కట్ చేసి బర్త్డే శుభాకాంక్షలు తెలిపి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నోజరుపుకోవాలని ఆకాంక్షించారు . ఈ సందర్భంగా మానవతా దృక్పథంతో హోలీ స్పిరిట్ ట్రస్ట్ చైర్మన్ పసలపూడి రమేష్ ద్వారా ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించిన ఇనుపనూరి నాగేశ్వరావు కుటుంబ సభ్యులకు 5,000/– రూపాయల ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో పులిపాటి ప్రసాద్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమం లో పాస్టర్ ఫెలోషిప్ మహాసేన ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మంద సంజీవరావు , పి ఎస్ ఐ , దానియేలు , యూసఫ్ , శరత్ పాల్ , యేసయ్య , ఏసోబు అనేక మంది సేవకులు పాల్గొన్నారు .

# బీటీ రోడ్డు నిర్మాణ,మరమ్మత్తులకు శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

- 9 కోట్ల 49 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన
- చిన్నబీరవల్లి,గార్లపాడు, బోనకల్ గ్రామాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు ఘనంగా స్వాగతం





**బోనకల్,మే 29,(ప్రజాజ్యోతి):** మండలంలోని చిన్న బీరవల్లి,గార్లపాడు, బోనకల్ గ్రామాల్లో 9 కోట్ల 49 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు మరమ్మత్తులు,బీటీ రోడ్డు నిర్మాణం కొరకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గురువారం శంకుస్థాపన చేశారు.శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు.బంతి పూలు చల్లుతూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తమ అభిమానాన్ని చాటుకున్నారు. మండలంలోని గార్లపాడు గ్రామం నుంచి వయా రామపురం మీదుగా నాగులవంచ గ్రామం వరకు 2 కోట్ల 23 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు మరమ్మత్తులకు శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత మండల పరిధిలోని చిన్న బీరవల్లి గ్రామం నుంచి నారాయణ పురం గ్రామం వరకు 4కోట్ల 50 లక్షల రూపాయలతో బిటి రోడ్డు మరమ్మత్తులకు శంకుస్థాపన చేశారు. బోనకల్ మండల కేంద్రానికి చేరుకొని బోనకల్ ఇందిరమ్మ డైరీ నుంచి రావినూతల గ్రామం వరకు 2కోట్ల 76 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.రోడ్డు నిర్మాణానికి సంబంధించిన అంశాలను అధికారులతో చర్చించి మ్యాప్లను పరిశీలించారు.కాంగ్రె స్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, తహసీల్దారు మద్దెల రమాదేవి,పైడిపల్లి కిషోర్ కుమార్,కర్నాటి రామ కోటేశ్వరరావు, మోదుగు సుధీర్ బాబు, గత్తం బాలరా జు,మారుపల్లి ప్రేమ్ కుమార్,మరిది శ్రీను,వట్టికొండ రామ క్రిష్ణ,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు, జెట్టెం పుల్లయ్య, పాసంగులపాటి కోటేశ్వరరావు, బుం గ రాములు,దేగల వేలా ద్రి, ఉసికల సురేష్, పంది రమేష్ కాంగ్రె స్ నాయ కులు ప్రజా ప్రతినిధులు అధి కారులు పాల్గొన్నారు.

## గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- మాజీ ఎమ్మెల్సీ శ్రీ బాలసాని లక్ష్మీనారాయణ గౌడ్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక బాలాజీ ఎస్టేట్స్ ఆఫీసులో తెలంగాణ గౌడ సంఘం , గోపా సంఘం ఖమ్మం జిల్లా గౌడ సంఘం ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రఘునాధపాలేం గ్రామంలో ఇచ్చిన 29 కుంటల స్థలంలో గౌడ కమ్యూనిటీ హల్ నిర్మాణం కొసం జున్ నెలలొ జరగాల్సిన శంకుస్థాపన కార్యక్రమం, బహిరంగ సభను విజయవంతం చేయడానికి తెలంగాణ గౌడ సంఘం, గోపా , ఖమ్మం జిల్లా సమన్వయంతొ సన్నాహక సభను మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మి నారాయణ గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది . ఈ సభ లో బాలసాని లక్ష్మి నారాయణ గౌడ్ మాట్లాడుతూ గౌడ జాతిని రక్షించడానికి , అభివృద్ధి బాట పట్టటానికి , జాతి పిల్లల భవిష్యత్తు కొసం గౌడ జాతి మొత్తం ఎప్పటికప్పుడు చైతన్యవంతం అవుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వవాయి పాపన్న ఆశయాలను చేజిక్కించు కొనేందుకు ఖమ్మం నగరంలో స్థలం కేటాయించినదని తెలిపారు . ఇప్పుడు ఆ స్థలంలో గౌడ కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం కొసం అడుగులు పడుతున్న సంగతి అందరి దృష్టిలో ఉన్నదే . ఈ నిర్మాణానికి వచ్చే నేల జూన్ మొదటి వారం కాస్త అటు ఇటుగా శంకుస్థాపన జరిగే అవకాశం ఉందని అన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , గౌరనీయులు మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు , పొంగులేటి శ్రీనివాస రెడ్డి,రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ శ్రీ బొమ్మ మహేష్ కూమార్ గౌడ్ , గౌరనీయులు తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షులు శ్రీ పల్లే లక్ష్మణ్ గౌడ్ మరియు గౌరవనీయులు తెలంగాణ గోపా అధ్యక్షులు శ్రీ బండి సాయన్న గౌడ్ పాల్గొనే అవకాశాలు ఉన్నాయి తెలిపారు . జరుగబొయె గౌడ కమ్యూనిటీ హల్ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించుకొవడానికి అందరూ సహకరించాలని కొరారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పల్లె లక్ష్మణ్ గౌడ్ , చింతలపాటి వెంకటేశ్వర్లు గౌడ్ , జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు కత్తి నేహ్రు గౌడ్ , బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి గౌడ్ , గోపా జిల్లా ప్రధాన కార్యదర్శి బొలగాని శ్రీనివాసరావు గౌడ్ , గుడిద శ్రీనివాస్ గౌడ్ , మార్కం లింగయ్య గౌడ్ , గండు యాదగిరి గౌడ్ , పొతగాని వెంకన్న గౌడ్ , అమరగాని వెంకన్న గౌడ్ , బొడపట్ల వెంకన్న గౌడ్ , బిచ్చాల తిరుమల రావు గౌడ్ , డాక్టర్ రాజశేఖర్ గౌడ్ , యరకల సైదులు గౌడ్ , తాళ్ళపల్లి రామకృష్ణ గౌడ్ మరియు ఖమ్మం జిల్లాలోని అన్ని మండలాల నుండి గౌడ మరియు గోపా సభ్యులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల పథకం మంజూరు పత్రాల పంపిణీ

- కాకరవాయిలో మొదటి విడత లో భాగంగా 34 మంది లబ్ధిదారులకు పంపిణీ




**తిరుమలాయపాలెం, మే 29, ప్రజాజ్యోతి :** తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామపంచాయతీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి అంజయ్య ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద అర్హులైన 34 మంది లబ్ధిదారులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోందని, మహిళలకు అందించే సంక్షేమ పథకాలు మాటలకే పరిమితం కాకుండా చేతల్లో చూపిస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో 34 మందికి ఇళ్లు మంజూరు చేసినట్లు వివరించిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి తగిన న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. అలాగే, త్వరలోనే రాజీవ్ యువ వికాసం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మొరపాక. నాగయ్య, కటుకూరి జోత్స్న, ధర్మపురి మంజుల, వీరబోయిన గంగయ్య, గూడూరు ఉమామహేశ్వర్, ఆత్మ కమిటీ మెంబర్ ఉప్పునూతల. నాగేశ్వరరావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్కూరి. శ్రీనివాసరెడ్డి, గూడూరు ఉపేందర్ ,దోనెపల్లి వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్ గుండాల లింగయ్య, గుండాల ఎల్లయ్య, గుండెబోయిన. ముత్తయ్య, బండారు సురేష్ , ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వీరమల్ల నరేష్ , నల్లగట్టు.లింగమ్మ , కొండ. రేణుక, పులి రమ్య గౌరబోయిన విజయ, కొత్తపెల్లి సైదమ్మ, బానోత్ రావుజా, పడిశాల ఇందిర,జెల్ల పాపయ్య, మందడి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ దవాఖానాలో ...

# అందని ద్రాక్షగా హోమియో వైద్యం

- అవస్థలు పడుతున్న బాధితులు
- తక్షణమే హోమియో వైద్యుని నియమించాలి
- సిపిఐ(ఎం) డిమాండ్



**నేలకొండపల్లి, మే 29 ప్రజా జ్యోతి :** స్థానిక ప్రభుత్వ హోమియో వైద్యశాలలో వైద్యులు లేకపోవడంతో ప్రజలకు హోమియో వైద్యం అందని ద్రాక్షగా మారింది. దీంతో బాధితులు సకాలంలో వైద్య సేవలు పొందలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత 30 ఏళ్లుగా నేలకొండపల్లి ప్రభుత్వ హోమియో దవాఖానాలో మండలంతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన వేలాదిమంది బాధితులు వైద్య సేవలు పొందుతున్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన హోమియో వైద్యులు డాక్టర్ నరసింహారాజు, డాక్టర్ రామారావు, డాక్టర్ సంఘమిత్ర తదితరులు ప్రజలకు హోమియో వైద్యాన్ని పరిచయం చేయడంతో పాటు అనేక దీర్ఘకాలిక సమస్యలకు చక్కని చికిత్సలను అందించి హోమియో వైద్యం పట్ల ప్రజలకు అచించలమైన విశ్వాసాన్ని కలిగించారు. తద్వారా హోమియో దవాఖానకు ప్రతిరోజు సుమారు 50 నుండి 60 మంది బాధితులు వైద్య సేవలు పొందేవారు. అలోపతి వైద్య విధానంలో అందించే వైద్య సేవలు అధిక ఖర్చుతో కూడుకొని ఉండటంతో అందుకు ప్రత్యామ్నాయంగా హోమియో వైద్యం అద్భుతంగా పని చేస్తుందని గతంలో ఇక్కడ పనిచేసిన అనేకమంది వైద్యులు నిరూపించి ప్రజలకు మరింత విశ్వాసాన్ని పెంచారు. నేటి ఆధునిక సమాజంలో మారిన ఆహారపు అలవాట్లు, కలుషిత వాతావరణం నేపథ్యంలో ప్రజల అనేక దీర్ఘకాలిక సమస్యలకు గురవుతూ తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితుల్లో స్థానిక ప్రభుత్వ దవాఖానలో హోమియో వైద్యం పట్ల ప్రజల నమ్మకానికి భిన్నంగా వైద్య సేవలు అందకపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గత అనేక నెలలుగా స్థానిక వైద్యశాలలో హోమియో వైద్యులు అందుబాటులో లేకపోవడంతో దీర్ఘకాలిక సమస్యలైన గ్యాస్టిక్, కిడ్నీలో రాళ్లు, సైనస్, చర్మ సమస్యలతో పాటు ఇంకా అనేక రకాల జబ్బులతో బాధితులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. దవాఖానలో పనిచేస్తున్న వైద్యరాలను తాత్కాలిక బదిలీపై హైదరాబాదుకు పంపించడం, స్థానికంగా ఎవరు అందుబాటులో లేకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హోమియో వైద్యాన్ని పొందుతున్న బాధితులు స్థానిక సిపిఐ(ఎం) మండల నాయకత్వాన్ని ఆశ్రయించి దవాఖానలో వైద్యులను తక్షణమే నియమించేలా అధికారులు, ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని కోరినట్లు పార్టీ మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, సీనియర్ నాయకులు ఏటుకూరి రామారావు తెలిపారు. ప్రజల కోరిక మేరకు తక్షణమే హోమియో దవాఖానాలో వైద్యులను నియమించాలని డిమాండ్ చేస్తూ వైద్య ఆరోగ్యశాఖ ఆయుష్ విభాగం రీజినల్ డైరెక్టర్ కు గురువారం లేఖ ద్వారా వినతి పత్రం పంపించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హోమియో వైద్యానికి నేలకొండపల్లి ప్రభుత్వ దవాఖాన ప్రధాన కేంద్రంగా ఉంటూ ప్రజలకు విశిష్ట సేవలు అందిస్తుందన్నారు. తద్వారా హోమియో వైద్యం పట్ల ప్రజలకు గతంలో ఇక్కడ పనిచేసిన అనేకమంది డాక్టర్లు అనేక దీర్ఘకాలిక జబ్బులకు చక్కని చికిత్సలను అందించి ప్రజల ఆదరాభిమానాలను పొందారన్నారు. నేడు దవాఖానాలో వైద్యులు అందుబాటులో లేకపోవడాన్ని, డాక్టర్ని నియమించకపోవడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి తాత్కాలిక బదిలీపై వెళ్లిన వైద్యురాలిని తిరిగి రప్పించాలని, లేనియెడల వేరొక వైద్యుని నియమించి ప్రజలకు వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు.

## పుట్టిన రోజు సందర్భంగా

# కుట్టు మిషన్ పంపిణీ




**నేలకొండపల్లి, మే 29 ప్రజా జ్యోతి :**వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ రేగూరి హనుమంతరావు పుట్టిన రోజు సందర్భంగా ఓ మహిళకు కుట్టు మిషన్ ను అందించారు. మండల కేంద్రంలో పుట్టిన రోజు వేడుకలను నిరాడాంబరంగా జరుపుకున్నారు. పేద ఆర్యవైశ్య మహిళకు కుట్టు మిషన్ ను అందించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కార్పోరేటర్ పసుమర్తి రామోహ్మన్, వాసవి క్లబ్ అధ్యక్షుడు సాగుబండి శ్రీనివాసరావు. ఎస్సై సంతోష్, రాధాకృష్ణ, వరప్రసాద్. దివాకర్ గుప్తా. దోసపాటి చంద్ర శేఖర్: మాటూరి సుబ్రహ్మణ్యం, ఎర్ర కోటి, రేగూరి వాసవి, దోసపాటి ఉషారాణి, కొత్త కరుణ తదితరులు పాల్గొన్నారు.

## కాకరవాయి లో శ్రీ మహరాణి అహల్య భాయ్ హోల్కర్ జయంతి ఉత్సవం

- 30 మంది చేనేత కార్మికులకు సన్మానం



**తిరుమలాయపాలెం, మే 29, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండల పరిధిలోని కాకరవాయి గ్రామంలో శ్రీ మహరాణి అహల్య భాయ్ హోల్కర్ జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ఉత్సవ కో–కన్వీనర్ తమిర రజినీ రెడ్డి ఆధ్వర్యంలో 30 మంది చేనేత కార్మికులకు సన్మానం చేయడం జరిగింది. అదేవిధంగా డ్వాక్రా మహిళలతో మాట ముచ్చట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కెలపల్లి నరేందర్రావు, జిల్లా ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాస్ రెడ్డి, జిల్లా దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి నలగట్టు ఉపేందర్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బొడ్డుపల్లి ప్రసాద్, నలగట్టు శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు ఇందూరి మహేష్, సీనియర్ నాయకులు గుండా గోవర్ధన్, పోలింగ్ బూత్ అధ్యక్షుడు గుండా ఆంజనేయులు, చేనేత సంఘం అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్, చేనేత కార్మికులు దాసరి జనార్ధన్, దికొండ లక్ష్మయ్య, గూడూరు ఉపేందర్, నల్లగట్టు నగేష్, దాసరి పాపయ్య, జెల్ల పాపయ్య, దికొండా బిక్షం, మోత్కూరి వెంకటేశ్వర్లు, దికొండా వెంకన్న, దికొండా వెంకటేశ్వర్లు, జెల్ల వెంకన్న, యనగందుల లింగయ్య, పిండిప్రోలు భగవంత్, పిండిప్రోలు శ్రీరాములు, పొట్టబర్ధిని గోవర్ధన్ జెల్ల సత్యం, ఏలెం నాగన్న, గూడూరు మల్సూర్, ఏలెం నాగరాజు, గూడూరు సత్యనారాయణ, డ్వాక్రా మహిళలు తాటికొండ శోభ, పెనుగొండ ధనమ్మ, గుండా సువర్ణ, గూడూరు దేవి, కొలిశెట్టి మంగమ్మ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణంపై అవగాహన



**కల్లూరు మే 29(ప్రజా జ్యోతి):** మండలంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు పై లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం గురించి గురువారం అవగాహన కల్పించారు. లబ్ధిదారులు నిర్మించిన ఇందిరమ్మ మోడల్ ఇంటి వద్దకు వెళ్లి చూపించారు. అలాగే లబ్ధిదారులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రంజిత్ కుమార్ హౌసింగ్ ఏఈ, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిలతో కలిసి రివ్యూ మీటింగ్ లో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి




(మొదటి పేజీ తరువాయి...)

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఖమ్మం జిల్లా ఎంపీ శ్రీ రామ సహాయం రఘురామ్ రెడ్డి సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, ఉమ్మడి ఖమ్మం జిల్లా శాసనసభ్యులు ఉమ్మడి జిల్లా ల కలెక్టర్ లు మరియు ప్రభుత్వ ఉన్నత అధికారులు, ప్యాడి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు రైతు సోదరులు నుండి కొనుగోలు చేసిన ధాన్యం గురించి మిల్లర్లు, లారీ కాంట్రాక్టర్ ల సమస్యలు గురించి ఈ సమావేశం లో చర్చించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం లో తడిచిన ధాన్యం ను పూర్తి గా ఆరబెట్టి నా ధాన్యం ను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అని మంత్రులు తెలియజేసారు. వర్షా కాల పంట సమీపిస్తున్న సందర్భంగా అధికారులు రైతులకు విత్తనాలు ,ఇతర సహాయం కొరకు జాగ్రత్త గా ఉండాలి అని రాష్ట్ర మంత్రులు తెలియజేసారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా లో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ ప్రక్రియ గురించి ఈ సమావేశం లో తెలియజేశారు.రాజీవ్ యువ వికాస్ ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు, వారి ఎంపిక గురించి ఈ సమావేశం లో చర్చించుకున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జూన్ 2 వ తారీకు నుండి ప్రవేశపెట్ట నున్న భూ భారతి గురించి అధికారులతో క్షుణ్ణంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# ఖమ్మం మహిళా మార్ట్ ను లాభాల బాటలో నడిపేలా మహిళా సంఘాలు నిరంతరం కృషి చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

పలు సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలోని మహిళలు అనేక రకాల ఉత్పత్తులను తయారు చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించే వేదికగా మహిళామార్ట్ ను ఏర్పాటు చేశామన్నారు. సమీకృత మార్కెట్ లో కూడా ఓ స్టాల్ ను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వివరించారు. వీటితోపాటు ఆన్ లైన్ లో కూడా మహిళా ఉత్పత్తులను విక్రయించేందుకు ప్రణాళికలు చేస్తున్నట్లు చెప్పారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్. వి. పాటిల్ మాట్లాడుతూ మహిళా ఉత్పత్తుల విక్రయానికి మంచి కేంద్రాన్ని మార్ట్ రూపంలో ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ మార్ట్ లో మహిళల ఉత్పత్తులను పెద్ద మొత్తంలో ఏర్పాటు చేయాలని డీఆర్ డీఏ అధికారులకు సూచించారు. అటవీ ఉత్పత్తులను విక్రయించుకునేందుకు మార్ట్ లో అవకాశం కల్పించాలని, వాటి ద్వారా మహిళలకు మరింత లాభం వచ్చేందుకు వీలుంటుందని తెలిపారు.అనంతరం మహిళా మార్ట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన టీ స్టాల్ ను సైతం ఉన్నతాధికారులు పరిశీలించి, టీ స్టాల్ లో టీ ని సేవించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.